# విషువత్ ప్రార్థనలు

1.
భూమధ్యరేఖ సమానము

ఆత్మ మరియు స్వభావము సమానము

పురుషుడు మరియు స్త్రీ సమానము

కుడి మరియు ఎడమ సమానము

మాస్టర్ నమస్కారము!

2.
కుడి ఎడమలను నిలువు సమము చేయును

పసుపు ఎరుపులను నీలము సమము చేయును

'అ' 'మ' లను 'ఉ' సమము చేయును

తల్లి తండ్రులను కుమారుడు సమము చేయును

మాస్టర్ నమస్కారము!

3.
ఉత్తర దక్షిణములను భూమధ్యరేఖ సమము చేయును

ప్రజ్ఞ పదార్థములను యోగము సమము చేయును

దృశ్యాదృశ్యములను అష్టమితిథి సమము చేయును

మనసు మరియు ఆత్మలను బుద్ధి సమము చేయును

మాస్టర్ నమస్కారము!

4.
అంకెలను 5లో సమము చేయుము

రంగులను ఆకాశ నీలములో సమము చేయుము

చిహ్నములను వృత్తములో సమము చేయుము

శబ్దములను ప్రణవనాదములో సమము చేయుము

మాస్టర్ నమస్కారము!

5.
ఉన్నతము మరియు అధమము మానవుని యందు సమము చేయబడినవి

పరమగురువులు మరియు పామరులు దైవవాహికల యందు సమము చేయబడిరి.

గ్రహములు బుధుని యందు సమము చేయబడినవి

శక్తి తరంగములు అనాహతము నందు సమము చేయబడినవి

మాస్టర్ నమస్కారము!

6.
కర్కాటక-మకరరాశులు మేషము-తులారాశులతో కలియును

మేషము గరుత్మంతుడు, తుల సర్పము

మేష-తులారాశులు ఆరాన్స్ యొక్క దండము

విషువత్ వెలుగే ఆ దండము

మాస్టర్ నమస్కారము!

7.
తూర్పు పడమరలు గ్రీన్‌విచ్ నందు కరగిపోవును

గంగ యమునలు సరస్వతి యందు సంగమించును

ఇడ పింగళ నాడులు సుషుమ్న యందు లీనమగును

కుడి ఎడమలు బ్రహ్మదండము నందు కరగిపోవును

మనము బ్రహ్మదండము నందుగల స్పందనముల యందు లీనమైపోదుము

మాస్టర్ సి.వి.వి నమస్కారము!

మాస్టర్ నమస్కారము!